క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



గుణదల(విజయవాడ తూర్పు): ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలని సినీ తార మెహరీన్ పిలుపునిచ్చారు. స్థానిక వెటర్నరీ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన జాయ్ ఎలక్ట్రిక్ షోరూంను ఆమె గురువారం ప్రారంభించారు. గరుడ సంస్థ ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు మెహరీన్ చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగిందన్నారు. గరుడ సంస్థ ఫౌండర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ-వాహనాల వినియోగం ద్వారా ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతోందన్నారు.

21 నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ షో



లబ్బీపేట(విజయవాడతూర్పు): ఈనెల 21, 22, 23 తేదీల్లో క్రెడాయ్ విజయవాడ చాప్టర్ 9వ ప్రాపర్టీ షో ఎ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్, ప్రచార పోస్టర్లను గురువారం గుణదలలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం మనీష్ కుమార్ సింగ్ క్రెడాయ్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగానికి చెందిన అన్ని విభాగాలను క్రెడాయ్ ప్రాపర్టీ షో ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి క్రెడాయ్ కృషి అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో క్రెడాయ్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రమణరావు, విజయవాడ చాప్టర్ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, వరదా శ్రీధర్, ప్రాపర్టీషో కన్వీనర్లు జి. సత్యసాయి రామ్, కె.రఘురామ్ పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరి

విజయవాడ కల్చరల్: కంచికామకోటి పీఠం ఆధ్వర్యాన లబ్బీపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. వేదపండితులు గురువారం చతుర్వేద పారాయణం చేశారు. నిత్యహోమం, బలిహరణం, నవకుంభారాధన నిర్వహించారు. సంగీత కార్యక్రమంలో భాగంగా చెన్నైకు చెందిన వసుధారాణి సంగీత మూర్తిత్రయం త్యాగరాజ స్వామి, కీర్తనలు, ముత్తుస్వామి దీక్షితార్ రచించిన దేవీ కీర్తనలను ఆలపించారు. వయోలిన్‌పై బీవీ దుర్గాభవాని సహకరించారు. నగరానికి చెందిన పలువురు సంగీత విద్వాంసులు పాల్గొన్నారు.

సాయినాథుడికి ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు షిర్డీ సాయిబాబా మందిరంలో 105వ పుణ్యతిథి మహోత్సవాలు గురువారం ఐదోరోజుకు చేరుకున్నాయి. బాబావారికి విశేషంగా లఘున్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకం, పంచసూక్త పఠనం చేశారు. క్షీరం, పంచదారతో బాబాకు అభిషేకం చేసి గులాబీలతో లక్షనామార్చన నిర్వహించారు.

చెప్పినవి.. చేసి చూపించాం

- 2019 ఎన్నికల మేనిఫెస్టోలో హామీలన్నీ అమలు చేశాం
- అదే ప్రజల వద్దకు వెళ్లి వివరిద్దాం
- మీకు మంచి జరగాలంటే మళ్లీ జగనన్న రావాలని చెబుదాం
- గత టీడీపీ ప్రభుత్వం పేదలను మోసం చేసింది
- 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి'లో ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ 'కృష్ణా, గుంటూరు' రీజినల్ కోఆర్డినేటర్ అయోధ్య రామిరెడ్డి, చిత్రంలో రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, దేవినేని అవినాష్, బొప్పన భవకుమార్, అడపా శేషు తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): 'చెప్పినమాట ప్రకారం పాలన చేసి చూపించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంతం. వైఎస్సార్ సీపీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం. ప్రజల వద్దకు వెళ్లి ఇదే విషయాన్ని తెలియజేసి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలో వివరిద్దామని' రాజ్యసభ సభ్యుడు, కృష్ణా, గుంటూరు జిల్లాల పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. తూర్పు నియోజకవర్గంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం అమ్మ కల్యాణ మండపంలో జరిగింది. అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 98 శాతానికి పైగా హామీలు నెరవేర్చి ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం పేదలను నమ్మించి మోసం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు, ఆరోగ్యానికి, భవిష్యత్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలవడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ కృష్ణా, గుంటూరు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని గుర్తుంచుకుని పని చేయాలని చెప్పారు. పార్టీ తరఫున చేయనున్న సామాజిక బస్సు యాత్రతో ప్రజలకు మరింత చేరువవుదామని పిలుపునిచ్చారు. తూర్పులో అవినాష్ పడుతున్న కష్టం పార్టీకి కూడా మంచి పేరు తెస్తోందని తెలిపారు. పార్టీ కోసం అందరూ కష్టపడి పనిచేయాలని, అవినాష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవినేని అవినాష్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా దమ్ము, ధైర్యంతో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్న గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అర్హులకు నేరుగా వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతికి ప్రతిపక్ష నేత జైల్లో ఉంటే ఆ పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో చిల్లర వేషాలు వేస్తూ నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడానికి కి ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలని, సామాజిక న్యాయ బస్సుయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, పార్టీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, పార్టీ సీనియర్ నాయకుడు కడియాల బుచ్చిబాబు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మైనార్టీ వర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి అండగా ఉంటున్నారని ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్‌కొఠారి అన్నారు. ఇటీవల ఏపీ సిక్కు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ దిల్‌షాసింగ్ ఆనంద్ మనోజ్‌కొఠారిని మర్యాదపూర్వకంగా కలిశారు. దిల్‌షాసింగ్ ఆనంద్‌ను సత్కరించి గౌరవించారు. రాష్ట్రంలో మైనార్టీ వర్గాలు జైన్, సిక్కులను గత పాలకులెవరూ గుర్తించలేదని పేర్కొన్నారు. తమకు రాష్ట్రంలో సముచితమైన గౌరవాన్ని అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక సిక్కు, జైన్ వ్యాపార వర్గాల నాయకులు పాల్గొన్నారు.

మేరీమాత జపమాల

పెనమలూరు: కానూరు కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో బుధవారం రాత్రి జపమాల.. స్తోత్రాలతో ప్రారంభమైంది. గుణదల మేరీమాత శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి జపమాలను ప్రారంభించి గురువారం ఉదయం వరకు నిర్వహించామన్నారు. భక్తులకు దివ్యబలి పూజాప్రసాదం పంపిణీ చేశారు.

సౌభాగ్యదాయిని..

కృష్ణలంక(విజయవాడతూర్పు): దసరా ఉత్సవాలు 'తూర్పు'లో ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా కృష్ణలంక మెట్లబజార్‌లోని వాసవీ సేవా సంఘం కార్యాలయం వద్ద గురువారం అమ్మవారు మహాచండీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. పలువురు దంపతులు అమ్మవారికి సామూహిక కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మానేపల్లి మాణిక్యాలరావు, గొంట్లా రామ్మోహనరావు, కోశాధికారి చందలూరి వెంకట సుబ్బారావు, గౌరవ సలహాదారుడు మట్టా సుబ్బారావు, పచ్చిపులుసు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

- రాణిగారితోటలోని శ్రీ మహాశక్తి దేవస్థానంలో అమ్మవారు గురువారం మహాచండీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు ఆధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు, హోమం జరిగాయి.

బస్టాండ్ సమీపంలోని త్రిశక్తి పీఠంలో కాళీమాత అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, చండీహోమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో జరిగిన కూచిపూడి నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్‌కుమార్, పుల్లయ్య, ఆధ్యాత్మిక సలహాదారుడు భారతుల విజయకిరణ్, సూపరింటెండెంట్ మధుసూదనరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

- విజయవాడకల్చరల్: కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి, విశ్వమాత చారిటబుల్ సంస్థ ఆధ్వర్యాన హనుమాన్‌పేట శంకర మఠంలో గురువారం జగన్మాతను మంగళగౌరిగా అలంకరించారు. వేదపండితుడు నిడుమోలు రమాసత్యనారాయణ ఆధ్వర్యంలో చండీహోమం, మహావిద్యా హోమం, రుద్రహోమం, కాలభైరవ హోమం చేశారు. పబ్బరాజు సుందరశాస్త్రి రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో జరుగుతున్నా దసరా మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారు గురువారం శ్రీ మహాచండీగా దర్శనం ఇచ్చారు. శాంతికల్యాణం అనంతరం నిర్వహించిన పల్లకీసేవలో ప్రజలు పాల్గొన్నారు. నిర్వాహక కమిటీ జనరల్ సెక్రటరీ వైట్ల కృష్ణ ప్రసన్న మాట్లాడుతూ ఈ నెల 23న అంగరంగ వైభవంగా ప్రభ మహోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అమ్మవారిని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ దర్శించుకున్నారు.

- బృందావనకాలనీలోని అనంత్ డైమండ్స్ షోరూమ్ వద్ద దసరా మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం శ్రీ మహాచండీ అవతారంలోని జగజ్జననీకి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు.



'వాసవి' ఆధ్వర్యాన.. మహాచండీదేవిగా..



మహాశక్తి దేవస్థానంలో మహా చండీదేవి అలంకారంలో.



త్రిశక్తి పీఠంలో మహాలక్ష్మీ దేవి అలంకారంలో..



సిద్ధార్థ ప్రాంగణంలో మహాచండీ అలంకారం



శాంతికల్యాణం తర్వాత జరిగిన పల్లకీసేవ



ఉత్సవంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, అవినాష్

పేదల ఆరోగ్యానికి 'సురక్ష'

వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత లభిస్తుందని వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంకపొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ పాఠశాల ఆవరణలో గురువారం 21వ డివిజన్‌లోని 108వ వార్డు సచివాలయం పరిధిలోని నివాసులకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ఇంటి వద్దే పరీక్షలు నిర్వహించి వారికి అనారోగ్య సమస్యలు ఉంటే జగనన్న సురక్షలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రూపకల్పన చేయడం గొప్ప విషయమన్నారు. రోగులకు ఉచితంగా మందుల కిట్లను పంపిణీ చేశారు. శిబిరంలో 730 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ తెలిపారు.

కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, జోనల్ కమిషనర్ కృష్ణ, రాష్ట్ర వైద్య విభాగం ఉపాధ్యక్షుడు షేక్ మెహబూబ్, వీఎంసీ అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బారెడ్డి, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



వైద్య శిబిరం ప్రారంభ సభలో మాట్లాడుతున్న అవినాష్

ఉత్సాహంగా దాండియా నైట్

లబ్బీపేట(విజయవాడతూర్పు): దసరా పండగ అంటేనే కుటుంబంలో అందఒక్కచోట కలిసి ఆటపాటలతో ఆనందంగా గడపడమని పలువురు పేర్కొన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని ట్రెండ్‌సెట్ మాల్ 8వ వార్షికోత్సవం పురస్కరించుకుని దసరా సందర్భంగా రెడ్ ఎఫ్‌ఎం 93.5 ఆధ్వర్యంలో దాండియా నైట్ నిర్వహించారు. కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుంది. మాల్ వచ్చిన వారు తమ మిత్రులు, కుటుంబ సభ్యులతో దాండియా ఆడటానికి మాల్‌లో ఏర్పాట్లు చేశారు. సెల్ఫీపాయింట్స్ పునీత్ విజన్ గెలాక్సీ వారితో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దసరా పండుగ వేళ అందరూ కుటుంబ సభ్యులతో తమ మాల్‌కు విచ్చేసి ఆనందంగా గడపవచ్చని ట్రెడ్‌సెట్ మాల్ కార్యదర్శి జగన్ తెలిపారు. రెడ్ ఎఫ్‌ఎంకు ఆర్జేస్ ఆర్‌జె ఆర్య, స్మార్ట్ స్వీటి, అన్య, సుధాకర్‌లు వేడుకల్లో పాల్గొన్న వారిని అలరించారు. కార్యక్రమంలో మాల్ కోశాధికారి కృష్ణప్రసాద్, రెడ్ ఎఫ్‌ఎం స్టేషన్ హెడ్ ఆదిల్‌బాష పాల్గొనారు.



ట్రెండ్‌సెట్ మాల్‌లో దాండియా ఆడుతున్న యువతులు

సామాజిక సేవ అభినందనీయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న దేవినేని అవినాష్ అభినందనీయులని వైఎస్సార్ సీపీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజినల్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ అన్నారు. తన తండ్రి పేరుతో దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 'తూర్పు'లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 13వ డివిజన్‌కు చెందిన ఆరుగురు నిరుపేదలకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.2.50 లక్షల విలువైన నాలుగు టిఫిన్ బళ్లు, రెండు ఇస్త్రీబళ్లను గురువారం మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, ఉపాధి కల్పనకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో దేవినేని అవినాష్, పార్టీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కడియాల బుచ్చిబాబు, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 13వ డివిజన్ ఇన్‌చార్జి రామాయణపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



తోపుడు బండ్లను అందజేస్తున్న మర్రి రాజశేఖర్

మేరీమట్టి మేరీదేశ్ కలశయాత్ర

విజయవాడరూరల్: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ బ్లాక్ పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో మేరీ మట్టి మేరీదేశ్ కలశ యాత్ర నిర్వహించారు. డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ సుంకర రాము మాట్లాడుతూ ఇండియా వన్ నేషన్ ఇంపార్టెన్స్‌ను కలశయాత్రపై వివరించారు. కార్యక్రమంలో కాలేజి సెక్రటరీ లక్ష్మణస్వామి, డాక్టర్ ఎ.పతంజలి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, విజయవాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయ ప్రతినిధి విజయబాబు, ఎస్ఆర్‌కే కాలేజీ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.చిన్న, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ స్టాఫ్ డాక్టర్ సీహెచ్ మాణిక్యరావు పాల్గొన్నారు.



సురక్షిత తాగునీటితో ఆరోగ్యం

కంకిపాడు: సురక్షిత తాగునీటి సరఫరాతో ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని మంతెన గ్రామంలో జల్ జీవన్‌మిషన్ నిధులు రూ.30లక్షల వ్యయ అంచనాతో చేపట్టనున్న తాగునీటి పైపులైన్ విస్తరణ పనులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి వినతి

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు ఎస్సీ శ్మశానవాటిక అభివృద్ధి చేయాలని ఏపీ ట్రాన్స్‌కో డీఎస్పీ ధర్మేంద్రను ప్రజలు కోరారు. ఈ మేరకు గుణదల విద్యుత్ సౌధలో ట్రాన్స్‌కో డీఎస్పీ ధర్మేంద్రకు గురువారం వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన 2.42 ఎకరాల ఎస్సీల శ్మశానం ఉబ్బిడివాగు పక్కన ఉన్నందున వర్షాకాలం సమాధి కార్యక్రమాలకు ఆటంకంగా ఉందని డీసీసీ కార్యదర్శి చింతపల్లి దాసు అన్నారు. గతంలో వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్టీటీపీఎస్ సీఎస్ఆర్ ఫండ్స్‌తో మెరక చేసి ప్రహరీ నిర్మించాలని కోరారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL
(ADDL. DISTRICT JUDGE)
AT KOTHA GUDEM
M.A.T.O.P. No. 45 of 2023

Between :
Uppaluri Subbalakshmi ...claim petitioner
AND
Dharmender kumar yadav and 2 others ...respondents

To:
R1: Dharmendar kumar yadav S/o. Ghan syam, 20 years Driver of the crime vehicle, R/o. Dolbandh village, Bihar State, Banka District
R2 : Kammal Jeet Singh, S/o. Late Ram Singh, age 50 years, R/o. H.No.119, near Utsav Bhavan, Sundar nagar, Supela, Bhilal city Durga district, Chattisgarh State.
R3 : The Branch Manager, National Insurance, D.No. 40-1-4/1, 2nd Floor, Behind Kotak Mahindra Bank, M.G. Road, Vijayawada.

NOTICE

Where as the above named claim pitftioner filed the above case for compensation. The claim petitioner filed the case due to death of her husband and injuries to her in accident dated 28-12-2022 at about 5.10pm, near Mulugu kaman, Mulugu village. Husband of claim petitioner was died on 04-09-2023. The claim petitioner filed for compensation against the respondants. The respondants not recived any summons from the Hon'ble Court. The Hon'ble Court was ordered the published publication that respondants appear before the Hon'ble Court on are before 08-11-2023 per your appearence or your appointed an advocate in the case.

Hence, you are here by directed to appear before the above said Court at 10:30 a.m. On 08-11-2023 either in person are through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)

ADAPALA PARVATHI
Advocate, Kothagudem,
Bhadradri Kothagudem District,
Cell : 7569887728









జగజ్జననికి జేజేలు

నమో చండీ అంటూ భక్తులు కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. దసరా ఉత్సవాల్లో గురువారం మహాచండీ అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మ సన్నిధిలో ప్రత్యేక కుంకుమార్చనలు, చండీ హోమం జరిగాయి. ఆలయ ప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో పలుచోట్ల ఏర్పాటుచేసిన వైద్యశిబిరాలు అనేక మంది భక్తులకు సేవలు అందిస్తున్నాయి. ఉత్సవాల్లో దుర్గమ్మ అన్నప్రసాదానికి భక్తులు బారులు తీరి కనిపించారు. అమ్మవారిని కనులారా దర్శించుకున్న భక్తజనం ఉప్పొంగిన భక్తిభావంతో వెనుతిరిగారు. -సాక్షి ఫొటోగ్రాఫర్ విజయవాడ







